అనుదినం జనపక్షం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 20, జనవరి 2023


## బహుమతులు ప్రదానం

**నవతెలంగాణ-అడ్డగూడూర్**

మండల కేంద్రంలో ఎస్‌వీఆర్ (ఫ్రెండ్స్) యూత్ ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి నల్లగొండ వరంగల్ జిల్లాల క్రికెట్ పోటీలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు ,మాజీ రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ మందుల సమేల్ హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భారతమ్మ , పాండు, బీజేపీమండల అధ్యక్షులు కడియం సోమన్న, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసి డెంట్ రాచకొండ రమేష్ , వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**నవతెలంగాణ -భువనగిరిరూరల్**



పోలీసు నియామకాలలో హైకోర్టు తీర్పు ప్రకారం మల్టిపుల్ ప్రశ్నలకు 7 మార్కులు కలిపి మెయిన్స్‌కు అనుమతించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏనగండ్ల సుధాకర్, ముత్యాల మనోజ్, ఎల్లంకి పూజిత, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వాసుదేవ రెడ్డి, బత్తిని వరుణ్ గౌడ్, కాకునూరి మహేందర్, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు నందరాజు గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూ నిర్వాసితుల పాదయాత్ర

- 48 గంటల మహా ధర్నా
- ఎంతటి త్యాగానికైనా సిద్ధం భూ నిర్వాసితులు
- భూ నిర్వాసితులను ఆదుకోవాలి
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ



**నవతెలంగాణ- భువనగిరిరూరల్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా రూపుదిద్దుకున్న 0.8 టీఎంసీ బస్వాపురం రిజర్వాయర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 11.39 టీఎంసీగా రూపుదిద్దుకొని నృసింహ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. సుమారు రెండు లక్షల 80 వేల ఎకరాలకు సాగు, తాగు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ప్రాజెక్టు పనులు ఒక అడుగు ముందుకు పది అడుగులు వెనకకు అన్న చందంగా మారడంతో భూ నిర్వాసితుల గోడు యాత్ర, పాదయాత్రలు దీక్షలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదు. అందుకు నిరసనగా ఈనెల 20వ తేదీన భువనగిరి ఆర్డీవో కార్యాలయం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గ్రామస్తులు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈనెల 21వ తేదీన 48 గంటల మహా దారుణ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయాన్ని అష్టదిగ్బంధనం చేయడానికి నడుం బిగించారు. వంటా వార్పు చేసి ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి తమ నిరసనను తెలియజేయనునట్లు తెలిపారు.

**ప్రాజెక్ట్ డబ్బులు రాకపోవడంతో పలువురు మృతి**

బస్వాపురం రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న భూ నిర్వాసితులకు సకాలంలో డబ్బులు రాకపోవడంతో ఒక వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకుని చనిపోగా, మరొక వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకొని మృతి చెందాడు, ఇటీవలనే ఒక వ్యక్తి డబ్బులు రాలేదని బాధతో గుండెపోటుతో మృతి చెందాడు. సుమారు 25 సంవత్సరాల యువకుడు తనకు పెళ్లి కావడం లేదని భూమికి నష్టపరిహారం చెల్లించడం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే నిర్వాసితుల బాధలు యేనలేనివి.

**భూమికి డబ్బులు చెల్లించడంలో తీవ్ర జాప్యం...**

బస్వాపురం రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న మొత్తం 1752 ఎకరాలకు డబ్బులు రావాల్సి ఉండగా, కేవలం 652 ఎకరాలకు మాత్రమే డబ్బులు చెల్లించారు. ఆ డబ్బులు కూడా మొదటి విడుదల 12 లక్షలా 50 వేలు ఎకరానికి చెల్లించగా, రెండో విడతలో 15 లక్షలా 50 వేల రూపాయలు చెల్లించారు. మిగతా 1100 మందికి రావాల్సిన డబ్బులు ఇప్పటి వరకు రాలేదు. ఆర్ అండర్ ప్యాకేజ్ ఇస్తామని చెప్పి మూడేండ్లు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో పలువురు మృతిచెందిన సంఘటనలు పాఠకులకు విదితమే.

**1085 మందికి ఇండ్ల నిర్మాణం**

బస్వాపురంలో సుమారు 2200 జనాభా ఉండగా, సుమారు 200 కుటుంబాలు బతుకుదెరువు కోసం వెళ్లినవారు ఉన్నారు. కేవలం 1085 రూపాయలు మందికి మాత్రమే 200 చదరపు అడుగుల స్థలాన్ని కేటాయిస్తూ వారికి 84 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. కానీ కేవలం 685 మందికి మాత్రం 50 కోట్ల రూపాయలు చెల్లించారు. మిగతా 400 కుటుంబాలకు 34 కోట్లు చెల్లించాల్సి ఉంది. కాగా ఇప్పటివరకు ప్లాట్లు అందుబాటులోకి రాలేదు.

**డిమాండ్స్...**

భూములకు పాత అవార్డును తొలగించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. ఇండ్లు , ఇండ్ల స్థలాలు కోల్పోతున్న వారందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి. గ్రామ సర్వేలో పాల్గొన్న కుటుంబంలోని ప్రతి సభ్యుడుకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి.జీవనాపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి. గ్రామంలో చదువుకున్న యువతి యువకులకు డ్యాములో, యాదాద్రి టెంపుల్ లో ఉద్యోగం ఇవ్వాలి.పట్టా భూములకు, ప్రభుత్వ భూములకు ఒకేసారి నష్టపరిహారం కింద డబ్బులు చెల్లించాలి.వ్యవసాయ కూలీలందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి.తమ కుల వృత్తులను కోల్పోతున్న వృత్తి దారులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.

**నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ**



బస్వాపురం రిజర్వాయర్లో ముంపు నకు గురవుతున్న పట్టా భూమికి ప్రభుత్వ భూమికి సమానంగా అందరికీ ఒకేసారి నష్టపరిహారం చెల్లించాలి. కులవృ త్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. చదువుకున్న యువతకు అర్హత బట్టి యాదాద్రి జిల్లాలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బతుకుదెరువు కోసం వెళ్లిన 200 కుటుంబాలకు న్యాయం చేయాలి.

**18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి**

**ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్**



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి. డిగ్రీ చదివిన యువతకు ప్రాజెక్టు డ్యాంలో, యాదాద్రి టెంపుల్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. నష్టపరిహారం అందిన తర్వాతనే ప్రాజెక్టు పనులు చేపట్టాలి. 1100 ఎకరాలకు సత్వరమే డబ్బులు చెల్లించాలి.

**పాదయాత్రలో పాల్గొన్ననున చెరుపల్లి**

నేడు జరిగే పాదయాత్రలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పాల్గొననున్నారు. ఈ పాదయాత్రకు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. మద్దతు ప్రకటించిన సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, ఇతర పార్టీల నాయకులు పాదయాత్రలో పాల్గొననున్నారు.



## ఉద్యమ నిర్మాణానికి కాంతారెడ్డి కృషి మరువలేనిది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నవతెలంగాణ-మునగాల**

మునగాల పరగణాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఉప్పుల కాంతారెడ్డి చేసిన కృషి మరువలేనిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మునగాలలో కాంతారెడ్డి సంస్మరణ సభ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా ఉద్యమాలతోనే పేద ప్రజలకు న్యా యం జరుగుతుందని చెప్పారు. దేశంలో కమ్యూనిస్టులకు భవిష్యత్ లేదనే దానిలో వాస్తవం లేదన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఎంతో గొప్పతనం, ఔనత్యం ఉందని గుర్తుచేశారు. కమ్యూనిస్టు దేశాల్లోని ప్రజలకు ఉపాధి అవకాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఆదేశాల్లో విద్య, వైద్యం అందు బాటులో ఉంటుందని తెలిపారు. మన దేశంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు కూడా లక్షలకు లక్షలు ఫీజులు చెల్లించే పరిస్థితి ఉందన్నారు. తాత్కాలిక ఆవేశాలకు లోనై అనేక మంది డబ్బు, పదవులకోసం ప్రలోభాలకులోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు, రైతాంగానికి సంక్షేమ పథకాలు అందిస్తూ కొంత వరకు మేలు చేస్తుందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఇంకా 50 రెట్లు అధికంగా అందించినా కమ్యూనిస్టు సిద్ధాంతాలు అవసరం ఉంటుందని తెలిపారు. కాంతారెడ్డి తనను వ్యక్తి గతంగా ఎంతో అభిమానించే వారని చెప్పారు. కాంతారెడ్డి మరణించినా ఆయన ఆశయాలు బతికే వున్నాయని, వాటిని ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... ఎర్ర జెండా నీడలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎర్ర జెండాను మించిన పార్టీ ప్రపంచంలో ఇక పుట్టబోదని ధీమా వ్యక్తం చేశారు. కాంతారెడ్డి ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకు పోయేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా గొప్ప ఆశయం, సిద్ధాంతం కోసం చివరిదాకా ఆయన పనిచేశారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీలో గొప్ప గొప్ప నాయకులతో కలిసి ఆయన పనిచేసి ఆదర్శ కమ్యూనిస్టుగా గుర్తింపు సంపాదించారన్నారు. ఆయన త్యాగాలు వృదా కావని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంతారెడ్డి ప్రతి ఒక్కరికీ సుపరిచితులని తెలిపారు. మునగాల పరగణాలోని అమరవీరుల కుటుంబాలకు ఆయన వెన్నుదన్ను నిలిచారని తెలిపారు. నీతిగా నిజాయితీగా నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ఈ సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోటా గోపి, రవినాయక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మిట్టగణ్పుల ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, నాగారపు పాండు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, రాజకీయ విశ్లేషకులు అందె సత్యం, గౌరి శంకర్, బంగారు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు దేశానికి వెలుగు

- రాష్ట్రం అమలుపరుస్తున్న పథకాలను మెచ్చుకుంటున్న ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు
- ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఉమ్మడి జిల్లాలో 22 లక్షల మందికి పరీక్షలు లక్ష్యం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**నవతెలంగాణ-సూర్యాపేట**



తెలంగాణలో కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగు నిస్తుంది అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక కుడ కుడ లోని ప్రభుత్వ పాఠశాల అవరణ లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాధారణం గా పని చేసుకునే వారు తమ చూపు ను నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యం లో ప్రభుత్వమే వారి వద్దకు వెళ్ళి పరీక్షలు చేసి వారికి చూపు ను ఇవ్వాలనే ఆలోచన తో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 22లక్షల మందికి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వైవిధ్య రంగాలలో దేశానికే రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణ రాష్ట్రం కంటి వెలుగు కార్యక్రమంతో వైద్య రంగం లో కూడా రోల్ మోడల్ అయ్యిందన్నారు.గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల కు వెళ్ళాలంటే సర్కారు వైద్యం వద్దు బిడ్డో అంటూ పాటలు కట్టి ప్రభుత్వ వైద్యం రంగాన్ని ఏద్దేవా చేసిన పరిస్థితులు ఉండేవన్నారు. వైద్య రంగం లో ముఖ్యమంత్రి తీసుకువచ్చిన మార్పుల తో సర్కారు వైద్యం మాత్రమే కావాలనే రోజులు వచ్చాయని మంత్రి తెలిపారు. ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఏమి వస్తది అని అడిగిన వారికి కంటి వెలుగే సమాధానమన్నారు. దేశంలోనే ఇటువంటి పథకం తెలంగాణలో మినహా ఎక్కడా లేదన్నారు. పేద ప్రజలకు కేసీఆర్ పెద్ద కొడుకులా వైద్యం చేయిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఎందరో కుటుంబాలలో వెలుగును నింప నుందని పేర్కొన్నారు. జిల్లాలో 616 క్యాంపులను ఏర్పాటు చేసి 50 టీములతో, వంద రోజులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్‌పుట్టా కిషోర్, డి .ఎం.హెచ్.ఓ కోటా చలం, ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కమిషనర్ రామంజులరెడ్డి, వార్డు కౌన్సిలర్స్ పద్మ, భాషా, డీఎస్పీ నాగభూషణం డిప్యూటీ డిఎంహెచ్ఓ హర్షవర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**నవతెలంగాణ-మునుగోడు**



కేంద్ర ప్రభుత్వం రైతుకు నష్టం కలిగించే చట్టాలకు నిరసనగా ఈనెల 26న నియోజవర్గ కేంద్రాలలో నిర్వహించే భారీ ట్రాక్టర్ ర్యాలీలో వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణల తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్రం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలని చెప్పారు. పెరుగుతున్న ధరలు అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదలపై బారాలు మోపే కుట్ర చేస్తుందని తెలిపారు. ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తాస్తారం చేస్తుందన్నారు. వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలని చెప్పారు. మోడీ ఎనిమిదేండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినట్టే రవాణ రంగాన్ని నాశనం చేశేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేరళ ప్రభుత్వ తరహా సంక్షేమ చట్టాలను అమలు చేయాలన్నారు. బీజేపీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వీర్యం చేసేందుకు హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తుందని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహా అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు. నైజాం రాచరిక పాలనపై కమ్యూనిస్టులు చేసిన పోరాటమని గుర్తుంచుకోవాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతుబంధు రైతు రుణమాఫీ రెగ్యులర్ రైతులకు వర్తించే పథకాలు కౌలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైత్ను సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్, యాట యాదయ్య, వేముల లింగస్వామి, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు ఉచిత నమోదు ప్రక్రియ చేపట్టాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**నవ తెలంగాణ -భువనగిరి రూరల్**



అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో అర్హులైన అసంఘటిత రంగ కార్మికులను గుర్తించి వారికి ఇ-శ్రమ్ పోర్టల్‌లో ఉచిత నమోదు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇ-శ్రమ్ పోర్టల్ లో అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు ప్రక్రియపై శాఖల వారీగా సమీక్షిస్తూ, తమ తమ శాఖలలో అర్హులైన కార్మికులు ఎంతమంది ఉన్నారో గుర్తించాలని, వారందరినీ నమోదు చేపట్టి వారికి సామాజిక భద్రత, వివిధ సంక్షేమ పథకాలను అందించడంలో భాగస్వాములు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకం ఇ-శ్రమ్ లో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణం,అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు కార్మిక శాఖ ద్వారా జిల్లాలో 91,217 మంది కార్మికులు పోర్టల్ లో నమోదు కావడం జరిగిందన్నారు. ఆదాయపు పన్ను, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్స్యూరెన్స్ సదుపాయం లేని వారు దీనికి అర్హులని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ ఉపాధులు, నర్సరీలు, పాడి పరిశ్రమ, ఉద్యానవన, మత్స్యకార, భవన అనుబంధ రంగాలలో, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్, ఆటోమొబైల్, రవాణా రంగం, డ్రైవర్లు, హెల్పర్లు, చేతి వృత్తులు, స్వయం ఉపాధి వ్యాపారులు, చిరువ్యాపారులు, కల్లుగీత, రిక్షా కార్మిక, బీడీ కార్మికులు, సేవారంగం, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద రోగులకు సేవలు అందించేవారు, అలాగే ప్రభుత్వ పథకాల అమలులో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలు, ఆశావర్కర్లు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, విద్యా వాలంటీర్లు, గ్రామ వార్డు వాలంటీర్లు, హమాలీలు, దుకాణాల్లో, సంస్థలలో పనిచేసేవారు, ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు, వలస కార్మికులు, తదితర రంగాలకు చెందిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉపేందర్రెడ్డి, జిల్లా కార్మిక మొయిజుద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్ సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఈశ్రమ్ జిల్లా మేనేజర్ శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు

- సరికొత్త పంథాలో ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తినకు అడుగులు
- సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- మంత్రి జగదీశ్ రెడ్డి

**నవతెలంగాణ-సూర్యాపేట**



ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్‌సభతో దేశరాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టబోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వెల్లడించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సరికొత్త పంథాలో ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తినకు అడుగులు వేస్తున్నారని ఆ అడుగులు 2024 లో సరికొత్త శకానికి నాంది పడబోతుందంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఏలుబడిలో దేశం గాఢాంధాకారంలోకి నెట్టి వేయబడిందన్నారు. అటువంటి గడ్డు పరిస్థితులనుండి దేశాన్ని బయట పడేసేందుకే బీఆర్ఎస్ ఆవిర్భావించిందని స్పష్టం చేశారు. అందుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఖమ్మం సభ సక్సెస్ తో అది నిరూపితమైందని ఆయన చెప్పారు. దేశంలో అలుముకున్న చీకట్లను తొలగించాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అన్నారు. అందుకే బి ఆర్ యస్ తో హస్తినకు పయనం కట్టారన్నారు.ఇప్పటికీ దేశంలో 35 శాతానికి పై బడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఆయన విమర్శించారు. అటువంటి పరిస్థితుల నుండి అధిగమించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బి ఆర్ యస్ కు దేశ ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం లో జరిగిన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వేముల పరామర్శ



**నవతెలంగాణ- రామన్నపేట**

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్వి నాయకులు మోటే లింగస్వామి తండ్రి మోటే బుచ్చయ్య ఇటీవల మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు లెంకల ప్రవీణ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎంపీటీసీ రేహన్, అక్రమ్, సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్, కునూరు కృష్ణ, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, మోటే రమేష్, కేశవదాసు వెంకటేష్, పాండురంగ చారి, కైరంకొండ నంద కుమార్, రాపోలు ఉపేందర్, మోటే బీరప్ప, మోటే శ్రీను, మోటే బక్కులు, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ -భువనగిరిరూరల్**

108 అంబులెన్స్ ,102 ,1962 పర్యవేక్షణకు సంబంధించిన యాదాద్రి జిల్లా అధికారులు ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్ ,ఎమర్జెన్సీ ఎక్సుక్యూటివ్ శ్రీనివాస్ గురువారంఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ఉన్న అమ్మఒడి వాహనాలు, పశుసంచార ,వాహనాలు పనితీరు సిబ్బంది పనితీరును పరిశీలించారు. 102 అమ్మఒడి వాహనాలు గర్భిణులను ఇంటి నుండి హాస్పిటల్ కి పరీక్షల కు వచ్చినపుడు, కానుపు తరువాత ఇంటికి తరలించే టప్పుడు దగ్గర ఉండి సిబ్బంది పనితీరును గమనించి, ప్రతి రోజు అందుబాటులో తక్షణమే చేరుకోవాలని అన్నారు. పశువుల సంచార వాహనాల సిబ్బంది కి కూడా ముగజీవులకు సరియైన సమయంలో వైద్యం అందించాలని మందుల కొరత లేకుండా చూసుకోవాలి అని వెలువైన సూచనలు చేశారు . 108 సిబ్బంది అంజయ్య ,రాజేందర్ ,102 అమ్మ ఓడి సిబ్బంది కాశినాథ్ ,ప్రభకార్ , యాదగిరి, జంగయ్య , తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన

**నవతెలంగాణ -ఆలేరు రూరల్**

మండలంలోని శరాజీపేట గ్రామంలో గ్రామపంచాయతీ వెనకాల నిర్మించిన నర్సరీని గురవుఆరం డీఎల్‌పీఓ యాదగిరి పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీ ప్యాకెట్ లో గింజలు పెట్టి వాటిని రక్షించాలని కోరారు ..ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ,ఎంపీ ఓ సలీం ,పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నర్రా రాములమ్మకు నివాళ్లు

**నవతెలంగాణ-చిట్యాల**



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా మోహన్‌రెడ్డి మాతృమూర్తి నర్రా రాములమ్మ ప్రథమ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేషం, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-నల్లగొండ**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ద్వితీయ మహాసభలు ఈ నెల 22న నకిరేకల్ జిల్లా పరిషత్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కే.సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. మహాసభలకు జిల్లాలోని పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని సభలను దిగ్విజయం చేయాలని వారు కోరారు.

# అంధులు లేని తెలంగాణ లక్ష్యం

- కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించిన గుత్తా, నల్లమోతు



మిర్యాలగూడ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

అంధులు లేని తెలంగాణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు పథకం అమలు చేస్తుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ఎంపీడీఓ కార్యాలయంలోని రైతు వేదిక, బాపూజీ నగర్ వడ్డెర కమ్యూనిటీ హాల్, మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామం నందు గల రైతు వేదికలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి చూపు లేని వారు ఉండకూడదని ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, కౌన్సిలర్లు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**నల్లగొండ :** ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో



నల్లగొండ

పాటు కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని చేపట్టిందని శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక 42 వ వార్డు ఆర్‌టీసీ కాలనీలోని ఐఎంఏ భవన్‌లో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పలువురికి ఆయన రీడింగ్ కళ్ళద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. కొండల్‌రావు రచించి, గానం చేసిన పాటను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కంచర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ జయ చంద్రారెడ్డి, మునిసిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్, వైద్యారోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** సంపూర్ణ అందత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఒకటో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఆర్డీఓ గోపి రామ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ మహమ్మద్ రహత్ అలీ, సిరందాసు కృష్ణయ్య, పీ.సైదులు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, జయప్రకాష్



దేవరకొండ

నారాయణ, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, కృష్ణకుమారి, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొండ భీమనపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, గ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, ఎంపీడీవో శర్మ, ఏపీవో రామచంద్రం, ఏపీఎం యాదయ్య డాక్టర్స్, కార్యదర్శులు, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** కంటి వెలుగు ద్వారా పేద ప్రజల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్ అన్నారు. మండలంలోని వెలిమినేడులో గురువారం ఆ గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ



నార్కట్‌పల్లి

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం ప్రపంచంలో ఎక్కడ కూడా కంటి చూపు పై రెండు కోట్ల యాభై లక్షల మందికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు లేవని గిన్నిస్ రికార్డు నమోదు చేసే స్థాయిలో మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం కొనసాగిందని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కనపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి,నార్కెట్‌పల్లి పి ఏ సీ ఎస్ చైర్మెన్ మధుసుధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, నక్కలపల్లి ఎంపీటీసీ కనుకు అంజయ్య, సర్పంచులు ఈద మాధవి నర్సింహ్మా, దాసరి రాజు, ఎడమ శేఖర్‌రెడ్డి, మండల నాయకులు కుమార స్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య,మండల అభివృద్ధి అధికారి యాదగిరి,తహసీల్దార్ మురళి మోహన్, మెడికల్ ఆఫీసర్ అరుంధతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్ వినయ్ కుమార్, ఎంపీవో సత్యనారాయణ, పి ఏ సీ ఎస్ చైర్మెన్ ఎల్లారెడ్డిగూడెం సారాశంకర్,నక్కలపల్లి ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు ,సత్యనారాయణ, భాషపాక రవి కుమార్, నాయకులు, వైద్య సిబ్బంది ఏ ఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగును సద్వినియం చేసుకోవాలి**
**ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎల్లారెడ్డిగూడెం, కొండపాక గూడెం గ్రామాల్లో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, చెరువుగట్టు



నార్కట్‌పల్లి

ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, కొండపాక గూడెం సర్పంచ్ మల్లేష్ , మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, వైద్య జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ అరుంధతి, తాసిల్దార్ మురళీమోహన్, ఎంపిడిఓ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మెన్ కొండూరు శంకరయ్య, ఉప సర్పంచ్ వడ్ల భూపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి సారా సుల్తానా, వైద్య సిబ్బంది వార్డ్ మెంబర్లు



చిట్యాలటౌన్

అధికారులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్ :** చిట్యాల మున్సిపాలిటీలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆదిమల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పందిరి గీత, జమాండ్ల జయమ్మ , వైద్యాధికారి గట్టు కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేటలో బాలికపై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘం మహిళా నాయకురాలు బంటు కవిత, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎస్పి క్యాంపులో గుర్రంపోడు మండలం మైలవరం గ్రామానికి చెందిన బొంత కావ్య హంతకులను కఠినంగా శిక్షించాలని, కోరుతూ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, దుర్గా రమణ,ఫారుక్, బంటు వెంకటేశ్వర్లు, సునీతా రమ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** పీఏపల్లి మండలం అంగడిపేట స్టేజిలో జరిగిన బాలికపై లైంగికదాడి, హత్య, చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి రమావత్ రమేష్ నాయక్, నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

**వేములపల్లి :** బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకి బాలికలపై, మహిళలపై లైంగికదాడులు, హత్యలు పెరుగుతున్నాయన్నారు. నిందితుల పట్ల కఠిన వైఖరి చేపట్టకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృత్తమవుతున్నాయని చెప్పారు. అధికారులు, పరిపాలన యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. లైంగికదాడి, హత్యలు చేసిన వారిపై కేసులు పెట్టి వెంటనే శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి చెల్లబొట్ల చైతన్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, కోటేష్, వెంకటేశం, లతీఫ్, రజియా, నరసమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి

## జనాభా ప్రాతిపదికన బీసీ కుల గణన చేపట్టాలి

- విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య

**నవతెలంగాణ-నల్లగొండ**

కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా ప్రాతిపదికన బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతంకు పెంచాలన్నారు. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను కల్పించి ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. పార్లమెంట్ అసెంబ్లీ సీట్లను 100 శాతం పెంచిన సీట్లను ఇంతవరకు పార్లమెంట్ అసెంబ్లీ గడప తొక్కని బీసీ కులాల వారికి నామినేటెడ్ పద్ధతి మీద ఆంగ్లో ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేటెడ్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.



సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని తెలిపారు. బీసీల విద్య ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేసి బీసీ కార్పొరేషన్ బడ్జెట్ వేట 50వేల కోట్లు కేటాయించి అతి కుటుంబానికి 10 లక్షల నుంచి 50 లక్షల వరకు 80శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనరాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, జిల్లా అధ్యక్షులు అయిత గోని జనార్దన్‌గౌడ్ నీలం వెంకటేష్, పగిలి సతీష్ పగిడి, జిడయ్య కారింగు నరేష్‌గౌడ్, జక్కుల మల్లేష్‌యాదవ్, మొగుళ్ల వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి



**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండలం నేరడ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా సంఘాల సభ్యత్వ క్యాంపెయన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలను ఇవ్వటం కోసం రైతుల నుండి భూములను ప్రభుత్వం కొనుగోలు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల పంపిణీ కోసం పేదలు ఎన్ని పోరాటాలు, ఆందోళనలు చేసినా సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. స్థలాలను పంపిణీ చేయకపోతే పేదలందరినీ సమీకరించి ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, వడ్డెగాని మహేష్, కందుల అనిత, కల్లూరి రామానుజమ్మ, నరసింహచారి, బిక్షం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

నిరుద్యోగ యువతి, యువకులు తమ విద్యకు తగ్గ ఉద్యోగ అవకాశాల కోసం కంటికి కునుకు లేకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధవుతున్నారు. ఈ సందర్భంలో వారికి కొన్ని వసతులు, ప్రత్యేకత సదుపాయాలు అవసరం. మిర్యాలగూడ గ్రంథాలయంలో కల్పించడంలో మిర్యాలగూడ ప్రముఖులు, లయన్స్ క్లబ్ సఫలీకృతులయ్యారు. గ్రంథాలయంలో హై స్పీడ్ ఇంటర్నెట్ మోడెం ఒక్కటే ఉంది. దీనివల్ల 600 మంది విద్యార్థులు ఇంటర్నెట్ సదుపాయం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఈ విషయాన్ని గ్రంథాలయ నిర్వహకులు లయన్స్ క్లబ్ పిడిజి లయన్ రామానుజాచార్యులు దృష్టికి తీసుకువెళ్లారు. లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో మూడు హై స్పీడ్ మోడెంలను, సుమారు 34 వేల రూపాయల విలువ గలిగిన వాటిని ఏర్పాటు చేశారు. వీటిని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం



దాసరి అంజయ్య, ఏఈ వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు పోయిన సమయంలో నెట్ ప్రాబ్లం లేకుండా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూపీఎస్‌లను కూడా భవిష్యత్తులో ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వరరావు, పాశం రవీందర్‌రెడ్డి కోలా సైదులు, పాశం మాధవరెడ్డి, గుండా రామారావు, గుండా రాంబాబు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల హక్కుల కోసం ఉద్యమించాలి

- మంద కృష్ణ మాదిగ

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

అనాథ పిల్లల హక్కుల కోసం ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో గురువారం ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అనాథ పిల్లల హక్కుల కోసం జనవరి 22న ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులకు వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. జనవరి 23న అన్ని పార్టీల నాయకులతో కలిపి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. జనవరి 30న హైదరాబాదును మహాదీక్ష కార్యక్రమం చేపడతామని తెలిపారు. అనాథల కోసం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీలు కూడా నిలబెట్టుకోలేదని



విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టే విధంగా ఒత్తిడి తేవడానికి బీజేపీ నాయకులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయాలని, ఎం ఎస్ పి, ఎంఆర్ పీఎస్ కార్యకర్తలను ఈ సందర్భంగా కోరారు. ఫిబ్రవరి 10న జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిని 12 గంటలు దిగ్బంధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్, కందుకూరు సోమన్న మేడి శంకర్ ,జానకి రామయ్య చౌదరి, సందే కార్తీక్, జీడిమెట్ల రవీందర్, గాదే రమేష్, కొత్త వెంకన్న, గురుపాటి కమలమ్మ, పెరిక లింగస్వామి ,ఎరసాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ



చింతపల్లి

**నవతెలంగాణ-చింతపల్లి**

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రికని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నవతెలంగాణ పత్రిక నిజాన్ని నికచ్చితంగా రాసే ఏకైక దినపత్రిక నవ తెలంగాణ అన్నారు. ప్రతి అక్షరం ప్రజల పక్షంగా, ఏ ఒక్కరికి అనుకూలంగా ఉండకుండా నిజానిజాలని వెలికి తీసే దమ్మున్న దినపత్రిక నవతెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, సంక్షేమశాఖ, మహిళా స్టీరింగ్ కమిటీ అధ్యక్షురాలు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల గిరిధర్, ఆర్డీఓ గోపిరం, తాసిల్దార్ విశాలాక్షి, స్థానిక ఎస్సై ఈ. రమేష్, ఎంపీడీవో రాజు, ఎంపీటీసీ ఎల్లంకి అశోక్, నవతెలంగాణ విలేకర్ జెల్లా నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి :** నవతెలంగాణ 2023 క్యాలెండర్‌ను నాంపల్లి



నాంపల్లి

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ నాంపల్లి రిపోర్టర్ మురళి, వార్డు సభ్యులు కర్నె యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు అన్నెపాక కిరణ్, ఇస్మాయిల్, సైదయ్య పాల్గొన్నారు.



## మృతుని కుంటుంబానికి పరామర్శ


**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ మండలం జంకు తండా గ్రామానికి చెందిన కొండపల్లి కోటయ్య (48) గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు జంకు తండా గ్రామానికి చేరుకొని కోటయ్య మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, నాయకులు మదార్ బాబా, సర్పంచ్ మాలవత్ రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ విబూది విజయ శ్రీను, వార్డ్ మెంబర్ చిన్న రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు భిక్షా నాయక్, సాలయ్య, కోటయ్య బంగారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలకు పచ్చ జెండా ఊపడం సంతోషదాయకం

**నవతెలంగాణ-నల్లగొండ**

గత 7 ఏండ్ల నుండి తెలంగాణ ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్‌లు కల్పించకుండ 5 సంవత్సరాల నుండి బదిలీలు లేకుండా కాలయాపన చేసి చివరకు పదోన్నతులకు బదిలీలకు పచ్చ జండా ఊపడం సంతోషదాయకమని టీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొన్నే శంకర్‌గౌడ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పదోన్నతులు బదిలీలు అన్ని కూడా అవకత వకలకు తావులేకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కొనసాగించాలని తెలిపారు.



## జిల్లా మహాసభల కరపత్రం విడుదల

**నవతెలంగాణ-నకిరేకల్**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల నిర్వహకులు యానాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలో పెన్షనర్ల సంక్షేమానికి అనుసరించాల్సిన వ్యూహాలను, విధివిధానాలను రూపొందించుకొని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ఆ దిశగా ముందుకు వెళ్ళినట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రిటైర్డ్ పర్సన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎం రంగయ్య హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభల కార్యనిర్వాహక కార్యదర్శి కోడి మల్లయ్య, గౌరవ సలహాదారులు ప్రకాశరావు, డివిజన్ అధ్యక్షుడు చాపల అంజిరెడ్డి పాల్గొన్నారు.

## 31న జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-నకిరేకల్**




ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్, బహిరంగ సభ ఈ నెల 31న నకిరేకల్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీ. కోటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీలను రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగం విద్యుత్ పై ఆధారపడి వ్యవసాయం సాగిస్తుండగా కేంద్ర ప్రభుత్వం కరెంటును ప్రైవేటీకరించడం వల్ల వారు సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో,రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిల భారత రైతు-కూలీ సంఘం ఉద్యమాలు నిర్వహిస్తున్నదన్నారు. అందులో భాగంగానే గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడానికి ఈనెల 31న పట్టణంలో నిర్వహించే జనరల్ కౌన్సిల్, బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, జ్వాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, అనంతరెడ్డి, అంబటి వెంకన్న, సిలువేరు జానయ్య, ఉపేంద్ర పాల్గొన్నారు.

## జేసీబీని ప్రారంభించిన మాజీ మంత్రి జానారెడ్డి

**నవతెలంగాణ-పెద్దవూర**

మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని పూల్యా తండాకు చెందిన రమావత్ శ్రీను నాయక్ తెచ్చిన నూతన జేసీబీ వాహనాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈయన వెంట పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రమావత్ శంకర్ నాయక్, అధికార ప్రతినిధి మోహన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నారాయణ నాయక్, తులసి నాయక్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## సూర్యాపేట

3

శుక్రవారం 20 జనవరి 2023


## పైపులైను పనులు ప్రారంభం

**నవతెలంగాణ- ఆలేరు రూరల్**



మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు కావడంతో జెడ్పీటీసీ కుడుకుల నగేష్ కొత్త పైపులైన్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులైను పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం ,ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి ఇందిరా, కోఆప్షన్ మెంబర్ గౌస్ ,వార్డు సభ్యులు రజిత, అంజయ్య, సబిస్తాన్ ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని మురళి ,సంజీవరెడ్డి ,నర్సింలు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అన్నప్రాసన

**నవతెలంగాణ-మద్దిరాల**

మద్దిరాల మండలం బండకింది తండా అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ ఆంగోతు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ పద్మ హజరై మాట్లాడుతూ తల్లి పిల్లల ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం తీసుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని, తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని సూచించారు. వైద్యుల, సలహాలు సూచనలు తూచా తప్పకుండా పాటించాలని కోరారు. గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం అందజేయడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుగుణ, గ్రామ పెద్దలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్ రావు

**నవతెలంగాణ -తుంగతుర్తి**

కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ,మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. దృష్టిలోపాల నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు.శిబిరాల వద్ద సెంటర్ కు వచ్చే వారికి నీడతోపాటు నీళ్ల సదుపాయం కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, తహసిల్దార్ రాంప్రసాద్, మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్, స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, ఎస్ హెచ్ ఓ డేనియల్ కుమార్, తూర్పుగూడెం సర్పంచ్ పూలమ్మ, ఉపసర్పంచ్ గుండగాని మహేందర్ ,పంచాయతీ కార్యదర్శులు భీమా రెడ్డి,నవీన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, చారి ,యాదగిరి, ఏఎన్ఎంలు భారతి,జయమ్మ, నాగలక్ష్మి, స్వర్ణలత, ఉమ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**అర్వపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు 18 సంవత్సరాల పైబడిన వారందరూ సద్విని చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కేంద్రం అని ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యాదగిరి రెడ్డి ఎంపీడీఓ విజయ, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు,సిహేచవో చరణ్ నాయక్ వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

**ప్రజల వద్దకే వైద్యం**

**ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**నేరేడుచర్ల :** కంటి వెలుగు కార్యక్రమం పేదల పాలిట వరమని ,ప్రజల వద్ద నుండి ఒక్క రూపాయి కూడా స్వీకరించకుండా రాష్ట్ర ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వైద్యం అందించే అతి పెద్దపథకం కంటి వెలుగు కార్యక్రమం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి పథకం ప్రపంచంలో మరి ఎక్కడ లేదని ప్రజల వద్దకే వైద్యం తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,కంటి





వెలుగు స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ వైద్యాధికారి పున్న నాగిని,శ్రుతి,పుర పాలక కమిషనర్ వెంకటేశ్వర్లు , తహసీల్దార్ సరిత, జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, అరిబండి సురేష్ బాబు ఇంజమూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ లకుమల్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య కంటి వెలుగు ప్రత్యేక అధికారి, సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ యల్లబోయిన లింగయ్య యాదవ్ ,సింగిల్ విండో చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, సర్పంచులు పల్లెపంగ నాగరాజు ,గంట పెద్ద మల్లారెడ్డి, వాడపల్లి రమణ నగేష్, ఎంపీడీఓ శంకరయ్య ,ఎంపిఓ విజయకుమారి,పెంచికల్దిన్న వైద్యాధికారి సీతామహాలక్ష్మి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మురళి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గార్లు ఆశ వర్కర్లు ,అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బందిలి తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :**రెండో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ పరిధిలోని నీలిబండ తండలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు కంటి చూపు ఇవ్వాలని ఉద్దేశంతో ఏర్పాటు



చేసిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీను , మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ , వార్డ్ కౌన్సిలర్లు భాస్కర్, శ్రీలత , సరిత , ప్రియులత రాము గౌడ్, తో పాటు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చివ్వేంల :**కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ భూక్య సంజీవ్ నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం చివ్వేంల, తిరుమలగిరి (జి )గ్రామాలలో ఏర్పాటు చేసిన స్థానిక సర్పంచులతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీవో గోపి, సర్పంచులు జూలకంటి సుధాకర్ రెడ్డి, కంచర్ల నిర్మల గోవిందరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు రజిని, కోటిరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు దేశానికి వెలుగు నింపుతుందనిన్నారు. ఈ శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీం స్పెషల్ ఆఫీసర్స్ డి ఆర్ డి ఏ కిరణ్ కుమార్ జడ్పీ సీఈవో సురేష్ కుమార్ జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ సర్పంచులు కనకటి సునీత తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ టు పన్నాల రమ మల్లారెడ్డి ఎమ్మార్వో జమీరుద్దీన్ ఎంపీడీవో ఇందిరా వైద్యాధికారి ఆశ్రీత తారమ్మ మాణిక్యమ్మ జ్యోతి పుష్ప. తో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కొలిశెట్టి వజ్రమ్మ పార్థివ దేహం అప్పగింత



**నవతెలంగాణ-సూర్యాపేట**

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు తల్లి,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వజ్రమ్మ బుధవారం మధ్యాహ్నం తన స్వగృహం అయిన కుడ కుడలో తుదిశ్వాస విడిచారు. గురువారం విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు వజ్రమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో ఆ పార్టీ పార్టీ కార్యకర్తలు, అనుబంధం సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆట పాటలతో వజ్రమ్మకు తుది వీడ్కోలు పలికారు. వజ్రమ్మ పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించారు. కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి జగదీష్ రెడ్డి అభినందించారు. వజ్రమ్మ మృతదేహం వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగ పడుతుందన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. శారద, అనాటమి విభాగాధిపతి కృష్ణయ్య వజ్రమ్మ మృతదేహాన్ని కుటుంబ సభ్యుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి , జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, దిరావత్ రవి నాయక్ మట్టి పెళ్లి సైదులు చెరకు ఏక లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నర్సింహ రావు, కందాల శంకర్ రెడ్డి ,బుర్ర శ్రీనివాస్, నాయకులు వజ్జ శ్రీనివాస్, చెరుకు సత్యం ,రాంబాబు, వెంకట్ నారాయణ ,ఎలిమినేటి రమేష్ వై



వెంకటేశ్వర్లు బొమ్మిడి లక్ష్మీనారాయణ, కోడి సైదులు, సుందరి జగన్ ,సుందర్ రావు, మామిడి పుల్లయ్య, సాయికుమార్ ,వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరనీయుడు కొండేటి వేణుగోపాల్‌రెడ్డి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఆత్మ బలిదానం చేసుకున్న కొండేటి వేణుగోపాల్ చిరస్మరణీయుడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేణుగోపాల్‌రెడ్డి 13వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వేణుగోపాల్‌రెడ్డి ఆశయ సాధనకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతున్నారని కొనియాడారు. అనంతరం వేణుగోపాల్‌రెడ్డి తల్లి కొండేటి లక్ష్మమ్మ, వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డితో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాలకూరి రవికుమార్, నకిరేకంటి వెంకన్న(కేకే), గుంపుల వెంకన్న, కంచి వెంకన్న, సుందరయ్య, పొడపంగి సామేల్, నరేష్, ఫరీద్ తదితరులు గోపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగొద్దు



- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నవతెలంగాణ -అర్వపల్లి**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జాజిరిగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారని వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు వృద్ధులకు బాధితులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని వసతులను అడిగి తెలుసుకున్నారు బాధితులు వృద్ధులు అధిక సంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు . ఈ కార్యక్రమములో తహసిల్దార్ యాదగిరిరెడ్డి ఎంపీడీవో విజయ గారు, వైద్యాధికారులు . మణిదీప్ . మణిరత్నం గారు, సి హే చ్ ఓ చరణ్ , ఎంపీ ఓ సందీప్ హెచ్ ఈ ఓ నర్సయ్య గారు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

- నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**నవతెలంగాణ -సూర్యాపేట రూరల్**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయిని గూడెం గ్రామనికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మానక సాయిలు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు.ఆయన పార్థివ దేహాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సందర్శించి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు,మెకనబొయిన శేఖర్,మెకనబోయిన సైదమ్మ, కొప్పుల రజిత,జె నర్సింహరావు మండల నాయకులు మందడి రాంరెడ్డి, శాఖ కార్యదర్శులు మానిక ఎల్లయ్య స్వామి, నారాయణ వీరారెడ్డి,కామళ్ల లింగయ్య సభ్యులు,గుర్రం వెంకట రెడ్డి,నల్లమెకల అంజయ్య,మానిక ధనయ్య, పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.





## పాడి పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

**నవతెలంగాణ-చిలుకూరు**

పాడిపశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిలుకూరు మండలం ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. గురువారం మండలంలోని చెన్నారగూడెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 69 మంది రైతులకు చెందిన 93 పశువులను పరీక్షించి ఉచిత మందులను, టీకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమతం కొండలు, పశు వైద్యాధికారి డాక్టర్ వీరారెడ్డి, పుట్టపాక బిక్షం, కొవ్వూరు వెంకటేశ్వర్లు, పుట్టపాక కొండలు, వైద్యులు శ్రీనివాస్, ఉపేందర్, వీరబాబు, అశోక్, లక్ష్మీనారాయణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి

- నిర్మాణ రంగాల్లో పెయింటర్లది కీలక పాత్ర
- జేకే టెక్నికల్ ఆఫీసర్ శ్రీరాం అవినాష్

**నవతెలంగాణ-గరిడేపల్లి**

యువత స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని, నిర్మాణ రంగంలో పెయింటర్ల పాత్ర కీలకమైందని ఉమ్మడి నల్లగొండ జిల్లా జేకే టెక్నికల్ ఆఫీసర్ శ్రీరాంఅవినాష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జేకే సిమెంట్ కంపెనీ ఆర్థిక సహకారంతో గురువారం పెయింటర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో పెయింటర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నూతన గృహ నిర్మాణాలు, అపార్ట్మెంట్లు, పెద్ద పెద్ద కంపెనీ నిర్మాణ రంగాల్లో, పెయింటర్ల పాత్ర కీలకమైందన్నారు. పెయింటర్లు అనుసరించాల్సిన మెలుకువలు, జాగ్రత్తలపై కంపెనీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏరియా డిస్ట్రిబ్యూటర్ నరేష్, సేల్స్ ఆఫీసర్ అనిల్‌కుమార్ శిక్షణనిచ్చారు. పెయింటర్లు అడిగిన పలు సందేహాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేకే సిమెంట్ డీలర్స్ తాటికొండ లక్ష్మయ్య, ప్రేమ్ కుమార్, రవి, పిచ్చయ్య ప్రదీప్, హుస్సేను, మహేష్, రాము, మట్టయ్య, రవీందర్, పెయింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా...!

- సహవిద్యార్థుల ఆర్థిక సాయం

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండల పరిధిలోని దోసపహడ్ గ్రామానికి చెంది ఇటీవల అనారోగ్యంతో సాల్వోజు నరేందర్ మృతి చెందారు. నరేందర్‌తో కలిసి పదవతరగతి చదువుకున్న 2001-02 నాగులపాటి అన్నారం జడ్పీ పాఠశాల విద్యార్థులు విషయం తెలుసుకుని రూ.40 వేల ఆర్థిక సాయం మృతిడి భార్య ఉమ, పిల్లలు భవ్య, భార్గవిలకు పాలకూరి రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ పిల్లల చదువులకు ఈ డబ్బు సహాయ పడితే బాగుంటుందని ఆశించారు. గతంలో కూడా అన్నారం గ్రామానికి చెందిన వారి సహ విద్యార్థి బాబా తల్లి అనారోగ్యంతో ఉండగా ఆస్పత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. కాగా ఆపదలో వున్న మిత్రులకు తోడుగా నిలబడుతున్నందుకు పలువురు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి వెంకన్న(కేకే), గుంపుల వెంకన్న, కంచి వెంకన్న, సుందరయ్య, పొడపంగి సామేల్, నరేష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

**నవతెలంగాణ-హుజూర్ నగర్**

హుజూర్‌నగర్ పట్నంలోని గోవిందపురం కాలనీలో చింతమల్ల నారమ్మ కుటుంబానికి హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి రూ.5వేలు, వార్డు కౌన్సిలర్ చిలుక బత్తిని సౌజన్య రూ. మూడేవేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అడగ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు రాజు, భాస్కర్, ఆశోదు శ్రీను, వెంకటేశ్వర్లు, బెనర్జీ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని కాపాడండి



**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. గురువారం స్థానిక లింగగిరి రోడ్డు నందు గల మనోహర్ ఆస్పత్రిలో బాలింత శిరీషకు రక్తం తక్కువగా ఉన్నదని టీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ బాబురావు ఫోన్ చేయగా ఆయన బ్లడ్ డోనర్ కోదాడ వారికి తెలియజేసి ట్రస్ట్ సభ్యుడు బోయిళ్ళ రాజును గ ఆసుపత్రికి పిలిపించి రక్తదానం చేసే విధంగా సహాయం చేశారు. సకాలంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని కాపాడాలని ఈ సందర్భంగా బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ

**వతెలంగాణ-పాలకీడు**



మండలంలోని పవిత్ర జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను గురువారం సంబంధిత అధికారులతో కలిసి మండల ఎస్ఐ సైదులుగౌడ్ పరిశీలించారు. ఈ నెల 26 నుండి 28వరకు ఉర్సు జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ అంక్షలు, పార్కింగ్ సౌకర్యం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీగా భక్తులు దర్శించుకునే దర్గా వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెల్త్, పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూపోలీస్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. స్థానికులు రోడ్ల వెంట టెంట్లు వేసి,అన్నదాన కార్యక్రమం లాంటివి చేయడానికి వీలు లేదన్నారు. భక్తులు పోలీసుల నిబంధనలకు సహకరించాలని కోరారు.

## పుస్తె, మెట్టెలు అందజేత



**నవతెలంగాణ-సూర్యాపేట**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల సదాచార్ ట్రస్ట్ సేవా మందిరంలో ఆర్థికంగా వెనుకబడిన ప్లంబర్ వృత్తి చేస్తున్న సూర్యాపేటకు చెందిన ఉడుతల మల్లయ్య, సైదమ్మ కుమార్తె యమున వివాహ నిమిత్తం దాతలు మిర్యాల శివకుమార్ కవితల ఆర్థిక సహకారంతో మంగళసూత్రం, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా మాట్లాడారు. ట్రస్ట్ అధ్యక్షులు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 80 మంది వివాహం చేసుకుంటున్న వధువులకు పుస్తె,మెట్టెలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, ఈగా విజయలక్ష్మి మొలుగూరి పద్మావతి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు ఏర్పాటు

**నవ తెలంగాణ -తిరుమలగిరి**



మున్సిపల్ పరిధి చౌరస్తా నుండి సూర్యాపేటకు వెళ్లే దారిలో ప్రజల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆ క్లబ్ సభ్యుడు కేసిడి రవీందర్ రెడ్డి తండ్రి కేసిడి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఆయన లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్ కుమార్, కాకి వెంకట్ రెడ్డి, మంద పద్మ రెడ్డి, లక్ష్మణ్, గిరి గౌడ్, రవీందర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు డప్పు నేర్చుకోవడం అభినందనీయం



**నవతెలంగాణ-గరిడేపల్లి**

జానపద కళలు అంతరించిపోతున్న తరుణంలో మహిళలు డప్పు నేర్చుకోవడం అభినందనీయమని అప్పన్నపేట సర్పంచ్ యడవెల్లి చంద్రారెడ్డి అన్నారు. గ్రామంలో డప్పు నేర్చుకుంటున్న మహిళలకు గురువారం ఆయన స్వంత ఖర్చులతో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డప్పు బృందం సభ్యులు చంద్రారెడ్డి, రామకృష్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డప్పు మాస్టర్ అమరవరపు సతీష్, మహిళలు వెంకటమ్మ, కల్పన, సుజాత, సంధ్య, స్రవంతి, స్వరూప, నాగమణి, రోష్టవి, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 20 జనవరి 2023

## సత్తయ్యకు నివాళులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మాజీ ఎంపీటీసీ బింగి రవి, తండ్రి బింగి సత్తయ్య దశదిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్ బేతి రాములు, సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ,సరాబు సంతోష్, పత్తి వెంకటేష్, బెదరకోట దుర్గేష్ యువజన విభాగం అధ్యక్షుడు పూల శ్రావణ్, జింకల భరత్, మహమూద్,ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్ ,చిమ్మి శివ మల్లు, 3వ వార్డు వార్డు అధ్యక్షుడు కొంతం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని నెమలి కాల్వలో ప్రముఖ పారిశ్రామిక వేత్త వంగాల బాలనర్సయ్య గౌడ్ జ్ఞాపకార్థం నెమలి కాల్వ యూత్ సభ్యులకు క్రికెట్, వాలీబాల్, షెటిల్ కిట్లను స్థానిక సర్పంచ్ వంగాల భిక్షపతి గౌడ్ చేతులమీదుగా గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేగు మల్లేష్, బందేల యాదయ్య గాదె రమేష్, బందేల జగన్, శ్రీమాన్, గోపయ్యమొగ్రి బాలాజీ, వంగాల భాస్కర్, గోలనుకొండ అశోక్, గాదె సాయి, కొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర, మహాధర్నాలను జయప్రదం చేయండి

- భూ నిర్వాసితుల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతూ సర్వం కోల్పోతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించే పాదయాత్రను, 48గంటల ధర్నాను జయప్రదం చేయాలని భూనిర్వాసితుల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సంయుక్తంగా పిలుపునిచ్చారు. గురువారం బిఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా తమ కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర , 48 గంటల మహా ధర్నా, వంటావార్పు, రాత్రి బస కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ నిర్వాసితులతో పాటు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు వివిధ సంఘాలు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ తిమ్మాపూర్ నిర్వాసితులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 52 రోజులుగా దీక్షలు చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని నిర్వాసితుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేసి పోరాటంలో పాల్గొంటామని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి భూములకు పాత అవార్డును తొలగించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లు ,స్థలాలు కోల్పోతున్న వారందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,గ్రామ సర్వేలో పాల్గొన్న కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, జీవనాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్‌చేశారు. ఈ నెల 20, 21 తేదీల్లో కలెక్టరేట్ ముందు జరుగుతున్న ఆందోళనలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసి నిర్వాసితులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడత శారద ఆంజనేయులు యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, డొంకన ప్రభాకర్, హై స్కూల్ చైర్మన్ ఉడుత మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, గ్రామ పెద్దలు ఎడ్ల చిన్న సత్తిరెడ్డి, జిన్నా నర్సింహ, వలబోజు నర్సింహచారి, అన్నెపు వెంకటేష్, అన్నెపు శ్రీశైలం, పిన్నం అనురాధ, జిన్నా పెద్ద నర్సింహ పాల్గొన్నారు.

# 'కల్యాణలక్ష్మి'కి లంచం తీసుకుంటే పురుగులు పడి పోతరు

- పార్టీ శ్రేణులు ఎవరైన ఆ పని చేస్తే తీవ్ర పరిణామాలు
- ఎమ్మెల్యే సంతకం పెడితేనే కల్యాణలక్ష్మి
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



నవతెలంగాణ-మోత్కూరు

పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక చేయూత ఇవ్వాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని, కల్యాణలక్ష్మి మంజూరు చేయిస్తామని ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తేవాలని, ఆడబిడ్డల సొమ్ము ఎవరు తిన్నా పురుగులు పడి పోతారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ వ్యాఖ్యానించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో 48 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం ఇప్పిస్తామని ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.5 వేలు తీసుకుంటున్నట్టు తన దృష్టికి వచ్చిందంటూ ఆయన పై విధంగా స్పందించారు. కల్యాణలక్ష్మి పథకం కోసం ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యేనైన తాను సంతకం పెడితేనే పథకంలో డబ్బులు వస్తాయని, ఎవరైన లంచం అడిగితే తన దృష్టికి తేవాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరైనా డబ్బులు తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ ప్రభుత్వం పేదలకు మేలు చేయాలన్న సంకల్పంతో అమలు చేస్తున్న పథకాలకు చెడ్డపేరు తేకుండా రియల్ ఎస్టేట్ లాంటి ఇతర బిజినెస్ లు చేసుకోవాలని సూచించారు. దేశంలో పేదింటి ఆడబిడ్డల వివాహం కోసం ప్రభుత్వం రూ.లక్షా 116 ఆర్థిక సాయం అందజేస్తున్న రాష్ట్రం తెలంగాణ తప్పితే మరో రాష్ట్రం లేదన్నారు. రూ.2 వేలు, 3వేల పింఛన్, 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, దళిత బంధు లాంటి పథకాలు తెలంగాణలో తప్పితే మరే రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రజలు అండగా నిలవాలని కోరారు.

**మానసిక ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలు దోహదం**

మానసిక ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి జీవన విధానంలో ప్రతి ఒక్కరు. శరీర దారుఢ్యానికి ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడ తాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్లరామకృష్ణారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కొండా సోమమల్లు, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులుపొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, తహసీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన క్యాలెండర్‌ను గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేని రవీందర్, చింతల గణేశ్, మెట్టు రామచంద్రారెడ్డి, కందగట్ల కృష్ణ, కత్తుల రవి, నందగిరి పరమేశ్, జక్క చలమందరెడ్డి, బాలనర్సింహ, మధు, స్వామి, శివ, రాజేశ్, రుషి, నవీన్, మహేశ్ పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

తారురోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో స్నేహబంధం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా తారు రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోసిన రోడ్లే ఉన్నాయి కానీ కొత్త రోడ్లు నిర్మాణం చేపట్టలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ఎంపీటీసీ బత్తుల సరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, పార్టీ సీనియర్ నాయకులు కిష్టయ్య ,శ్రీపాల్ రెడ్డి, శంకరయ్య ,ప్రకాష్ రెడ్డి ,బిక్షపతి పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సీతరాంపురం గ్రామానికి చెందిన కాలి బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు పరామర్శించి,బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సహకారంతో రూ:5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు మలిపెద్ది యాదిరెడ్డి,బూత్ అధ్యక్షుడు కాలి రాజు నాయకులు కృష్ణ,ప్రభాకర్, నర్సింహ్మలు, శేఖర్, వంశీ,రాములు, అంజయ్య, వీరస్వామి, లచ్చయ్య, పాండు,గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- రామన్నపేట





మండల కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో బీఎస్పీ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ లు నియామక పత్రాన్ని అందజేశారు. మండల అధ్యక్షులుగా మేడి సంతోష్, ఉపాధ్యక్షులుగా గుని రాజు, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి నర్సింహ, కార్యదర్శిగా నకిరేకంటి సతీష్, కోశాధికారిగా గట్టు రమేష్, బివిఫ్ కన్వీనర్ మేడి స్వామి, సోషల్ ఇంచార్జి మేకల నటరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అంధత్వ నిర్మూలన కోసం కంటివెలుగు

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి



చౌటుప్పల్



ఆలేరుటౌన్



రామన్నపేట



భూదాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించినట్లు దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రమేలసత్పతి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు,ఉచితంగా అద్దాలను మందులు,అందజేస్తారని తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 25శాతం మంది ప్రజలకు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, శుక్లాలు 43 శాతం, బాల్యంలో అందత్వం నాలుగు శాతం, నెలలు నిండని శిశువులకు నాలుగు శాతం, డయాబెటిస్ రేటినోపతి ఏడు శాతం, చూపు మందగించడం మూడు శాతం,నీటి కాసులు ఏడు శాతం తో బాధపడుతున్నారని, దేశంలో ఎక్కడి లేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని,ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్,జెడ్పి వైస్ చైర్మెన్ బిక్కు నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్యాంసుందర్, ఎంపీడీవో నూనె ఉమాదేవి,పిహెచ్‌సీ డాక్టర్ సుధీర్ రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ , పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ సర్పంచులు పోగుల ఆంజనేయులు వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ ,కో ఆప్షన్ సభ్యుడు రహమత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పిఎసిఎస్ డైరెక్టర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

**బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కార్యక్రమంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు, గురువారం నాడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగారెడ్డి, స్థానిక సర్పంచ్ మల్ల గారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పిటిసి పున్న లక్ష్మి, గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ, జడ్పిటిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి కండ్ల అద్దాలు ఇస్తారని, అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ దేశం గర్వించదగ్గ విధంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో అత్యంత ముఖ్యమైన ప్రజా ఆరోగ్య పథకమైన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలను చేయించుకుని చూపులు మెరుగుపరుచుకోవాలని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్విరాజ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం పై వాల్ పెయింటింగ్ చేయించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని మన గ్రామ పంచాయతీ ఆవరణలో మన ఊరి ప్రజల కోసం ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏటేల్లి సునీత, గొలుసుల ప్రసాద్, కొమ్ము సుస్మిత, లెంకల జ్యోతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

**వలిగొండరూరల్ :** మండలంలోని పేద ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ రాజ్ అన్నారు.గురువారం మండలంలోని దాసిరెడ్డిగూడెం, నెమలి కాల్వ, వేములకొండ గ్రామాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సౌకర్యార్థం రెండవ విడత ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళఅద్దాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎంహెచ్ఓ యశోద, జిల్లా కంటి వెలుగు ప్రోగ్రామ్ అధికారి సుమన్ కళ్యాణ్,జెడ్పిటిసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచులు కొమిరెల్లి సరితా సంజీవ రెడ్డి, బోళ్ల లలితా శ్రీనివాస్, వంగాల భిక్షపతి, బోడ లక్ష్మీ బాలయ్య,ఎంపిటిసిలు సామ రాం రెడ్డి, నోముల మల్లేష్,ఎంపిడిఓ గీతారెడ్డి,తహశీల్దార్ గణేష్ నాయక్, వైద్యులు రమేష్, నతీమోద్దీన్, తేజస్విని, శాంతి కుమార్, జ్యోతి,మాధవి, అనూష,స్వామి, ఉదయ్ కిరణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు-2 కార్యక్రమంని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది సూచించిన విధంగా సమయం ప్రకారం ప్రజలు కంటి వెలుగు శిబిరం వద్దకు వచ్చి కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్,మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ,మండల వైద్యాధికారి హైమావతి, ఎంపీడీవో జి శ్రీనివాసులు,తహశీల్దార్ జ్యోతి,సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్,ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, ఎంపీఓ జనార్దన్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షర్ఫోద్దీన్, పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరురూరల్:** 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆలేరు జెడ్పీటీసీ కుడుదుల నగేష్ అన్నారు. గురువారం మండలంలోని శరాజిపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ గంగ మల్ల అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు , సర్పంచ్ బండ పద్మ పర్వతాలు ,ఎంపీటీసీ నరేందర్ రెడ్డి ,డాక్టర్ నవీన్ కుమార్ .పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఎంపీ ఓ సలీం, మెడికల్ ఆఫీసర్స్ .ఏఎన్ఎం లు. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులోని లింగారెడ్డిగూడెంలోని జీఎస్.రెడ్డి గార్డెన్స్ లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కళ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, పోలోజు శ్రీధర్‌బాబు, డాక్టర్ కాటంరాజు, మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, నాయకులు తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, సందగల్ల సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

**అడ్డగుడూర్ :** కంటి వెలుగు కార్యక్రమం కండ్ల సమస్యలు వున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపిదర్శనాల అంజయ్య అన్నారు. మండల పరిధిలోని కొండం పేట గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ: నిరుపేదలుఅంధకార సమస్యల తో బాధపడకూడదని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్, ఎంపీడీఓ.చంద్రమౌళి , వైద్య సిబ్బంది టీమ్ డాక్టర్ ఆరాఫ త్ ,మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , మండల కో-అప్షన్ అంథోని , గ్రామ సర్పంచి ఇటికాల కుమార స్వామి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మలరామరం :** రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్ బాల్ నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు,ఉచితంగా అద్దాలను మందులు,అందజేస్తారని తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత,ఎంపీటీసీ ఈదమ్మ,ఉపసర్పంచ్ జూపల్లి భరత్,మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్, వైద్యాధికారి డాక్టర్ సుమలత,ఆయుర్వేదిక్ డాక్టర్ క్రాంతి కుమార్,ఆసుపత్రి సిబ్బంది,కంటివేలుగు టీం ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పోచంపల్లి పురపాలక కేంద్ర ప్రజలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. గురువారం 1వ వార్డు కార్యాలయం, ముక్తాపూర్‌లో ఆమె కంటి వెలుగును' ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం పోచంపల్లి పురపాలక పరిధిలోని 13 వార్డులలో, వార్డుకి 4 రోజులు పాటు క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాలు పైబడిన ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల, కొంగరి కృష్ణ, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కో ఆప్షన్ నుశ్రత్ సుల్తానా, మెడికల్ ఆఫీసర్ డాఎం ఉమరాని, డాఎం శ్రీ వాణి, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్ :** రెండవ విడత కంటి వెలుగును పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం స్థానిక పాత ఆర్ అండ్ బి కార్యాలయం ఆవరణలో కంటి వెలుగును కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు ఇంచార్జ్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ 135 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్లు డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ మనీషా, సూపర్‌వైజర్లు యాకయ్య, కిష్టయ్య, ఏఎన్ఎం సంతోషి ,విజయలక్ష్మి , సత్యవతి, విజయ, మాధవి, సువర్ణ, వాణి, కళమ్మ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్



వ్యవసాయ సీజన్ ముగియడంతో వ్యవసాయ కూలీలు పనులు లేక ఖాళీగా ఉంటున్నారని వెంటనే అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వరకు వరి నాట్లు ఉండడం వల్ల కూలీలకు పనులు దొరికాయన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగియడంతో పనులు లేక ఖాళీగా ఉంటున్నారని వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దండెం నర్సిరెడ్డి,చేగురి నగేష్, నాయకులు చేగురి పాండు,మాధవి,లక్ష్మమ్మ ముత్యాలు,సాలమ్మ పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక బద్ధంగా ఉద్యమిస్తుందని తెలిపారు. ధరణి పోర్టర్ లో అవకతవకలు పంట రుణమాఫీ పై రైతు బీమా రైతుబంధు అందని రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సర సెమిస్టర్ ఫీజులను తగ్గించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - భువనగిరి



మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ లో పెంచిన పరీక్షా ఫీజులు, వేరియస్ ఫీజులు తగ్గించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్ వనం రాజు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో భువనగిరి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంజీయూ పరిధిలో డిగ్రీ ప్రథమ సంవత్సరం సంబంధించిన ఫీజులు గతం కంటే అధికంగా పెంచారన్నారు. యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజులు అదేవిధంగా వేరియస్ ఫీజులను విద్యార్థులు కట్టాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకునే విధంగా యూనివర్సిటీల ఫీజుల నిర్ణయం ఉండాలి కానీ విద్యార్థులు చదువుకు దూరం చేసే పరిస్థితిని తీసుకురావటం యూనివర్సిటీ అలా వ్యవహరించడం సరికాదని అన్నారు.వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు నిలిగొండ వినయ్, తొక్క పురం కార్తీక్ ,భువనగిరి వంశీ, బట్టుపల్లి రాకేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ -బీబీనగర్



మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా మంజూరైన 60 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ పట్టణాన్ని కి మరిన్ని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలిప్రణిత పింగళ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మల్లగారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎండి దస్తగిరి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బింగి రవి, తండ్రి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా ఆలేరు శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశదిన కార్యక్రమంలో పాల్గొని సత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గ్యాధపక నాగరాజు, మాజీ సర్పంచ్ తిరుపల్లి సబిత బాబు రెడ్డి ,సోమవారం మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని సర్నేనిగూడేం గ్రామానికి చెందిన పల్లపు లింగమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఆమె భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించిఅంత్యక్రియ నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్నే రాణి, గంగాదేవి జంగయ్య, నకిరేకంటి కుమార్, వార్డు మేంబర్లు మల్లయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బోరు మోటార్ ఏర్పాటు

### మున్సిపల్ చైర్మన్ చిట్టిపొల్లు విజయలక్ష్మి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి శుక్రవారంమార్కండేయ స్వామి దేవాలయానికి సంబంధించిన నారాయణగిరి లో గల యకరంన్నర భూమిలో పూల తోట ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బోరు బావి దానికి సంబంధించిన మోటర్ కోసంఅడిగిన వెంటనే భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆర్థిక సహాయంతో బోరు దానికి సంబంధించిన మోటరు పైప్ లైన్ ఇస్తానని హామీ శుక్రవారం బోరు మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కండేయ స్వామి దేవాలయ అర్చన కోసం పూల తోటను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని దానికి దేవాలయ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే అన్ని విధాలుగా సహకారం అందిస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్క లింగ స్వామి, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ధర్మకర్తలు పాలాది యాదగిరి, గుండు బాల్ నరసింహ, అర్చకులు బొమ్మ పాండు , పాల్గొన్నారు..



## గండవరపు సత్యనారాయణ వర్ధంతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరిలో బీజేపీ వ్యవస్థాపక సభ్యులు గుండవరపు సత్యనారాయణ 9వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వారి నివాసంలో గురువారం ఆ పార్టీ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గండవరపు సత్యనారాయణ సతీమణి గుండవరపు సుగుణావతి,వారి కుమార్తెలు లక్ష్మీసరస్వతి, యస్.సి మెర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్,బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,కిసాన్ మెర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పడమటి జగన్ మోహన్ రెడ్డి,నాయకులు చందుపట్ల వెంకటేశ్వర రావు,బట్టు రామచంద్రయ్య,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,సుధగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



మోత్కూరు

నవతెలంగాణ-మోత్కూరు

ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణలోని ప్రతి వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడంలో భాగంగా మొదటగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరికిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత కంటి వెలుగులో కేవలం కంటి పరీక్షలు చేసి దగ్గరి చూపు లోపం నివారణకు కళ్ల అద్దాలు పంపిణీ చేశామన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో దూరపు చూపు లోపం నివారణకు అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించేలా సీఎం కేసీఆర్కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. మండలంలోని రాగిబావి గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్నిప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లిశారద సంతోష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిలిండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ బులిపాక లక్ష్మీ, మండల ప్రత్యేకాధికారి యాదయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, టి.మేఘారెడ్డి, మండల,మున్సిపాలిటీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

**భువనగిరి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 2, 17 వార్డుల్లో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ జిల్లాలో 34 కంటి వెలుగు టీమ్‌ల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వంద రోజుల్లోపు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.కే. మల్లికార్జున రావు మాట్లాడుతూ పట్టణంలో 2 టీమ్ ల ద్వారా, జిల్లా లో 34 టీమ్ ల ద్వారా కంటి




భువనగిరి

వెలుగు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కంటి వెలుగు క్యాంపు ల ద్వారా కంటి పరిక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమములో అడిషినల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) దిపాక్ తివారి, జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి డా.కే. మల్లికార్జున రావు, నోడల్ అదికారి సరోజ, గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు. వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ - భువనగిరి

బస్వాపురం ప్రాజెక్టు కింద ముంపు ప్రాంత ప్రజలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం బిఎన్ తిమ్మపురం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడారు.తమ కుల వృత్తులను కోల్పోతున్న వృత్తి దారులకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.పాదయాత్రకు మరియు మహా ధర్నా, వంటావార్పు కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడత శారద ఆంజనేయులు, గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, డొంకన ప్రభాకర్, హై స్కూల్ చైర్మన్ ఉడుత మహేందర్, ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్ గ్రామ పెద్దలు జిన్నా నర్సింహ, వలబోజు నర్సింహచారి, అన్నెపు వెంకటేష్, అన్నెపు శ్రీశైలం, పిన్నం అనురాధ, జిన్నా పెద్ద నర్సింహ పాల్గొన్నారు.



## కళాశాల మైదాన విస్తరణ పనులు ప్రారంభం

### పనులను పరిశీలించిన పైళ్ల

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలో స్థానికంగా ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో జరుగుతున్న గ్రౌండ్ లెవెలింగ్ పనులను పరిశీలించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడాకారులకు మైదానం అందుబాటులో ఉండే విధంగా పనులను చేయాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం క్రీడలకు నెలవుగా మారాలన్నారు.అభినందనలు క్రీడాకారులకు మైదానంకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన సీనియర్ క్రీడాకారులు జిల్లా రైతుసమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్యకు వ్యయమా ఉపాధ్యాయులు, క్రీడాకారులు, వాకర్స్ లు కృతజ్ఞతలు తెలిపారు.



## ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్ మృతి

నవతెలంగాణ - మద్దిరాల

పొలం దున్నుతూ ట్రాక్టర్ తిరిగి పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్డిగూడెం లోగురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బెడద సతీష్ (43)తనకున్న ట్రాక్టర్ తో అదే గ్రామానికి చెందిన నాగెళ్ళిశ్రీనివాస్ పొలం దున్నటానికి వెళ్లి దున్నే క్రమంలో ట్రాక్టర్ తిరిగి పడి పొలం దున్నుతున్న సతీష పై పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతచెందాడు అని తెలిపారు.మృతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నారు.బార్య శ్రీలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

## బిక్కేరు వాగు ఇసుక దోపిడీని అడ్డుకోవాలి

- టీఎస్‌యూ వ్యవస్థాపక అధ్యక్షుడు యుగంధర్

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు, అడ్డగూడూరు మండలాల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ దోపిడీనిఅడ్డుకోవాలని టీఎస్ యూ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది వర్రె-పాటి యుగంధర్ డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు, అడ్డగూడూరు, అర్వపల్లి, శాలిగౌరారంలోని బిక్కేరు వాగు, మూసీనది నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అనుచరులైన కాంట్రాక్టర్లు ప్రాజెక్టుల పేరు చెప్పి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం మోత్కూరు మండలంలోని సదర్శాపురం, కొండగడప, గుండాల మండలంలోని పెద్దపడిశాల, వంగాల గ్రామాల నుంచి బిక్కేరు వాగు నుంచి బస్వాపురం ప్రాజెక్ట్ పేరు చెప్పి ఇసుక అక్రమ రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అధికార యంత్రాంగం కూడా సహకరిస్తున్నారని, ఆయా గ్రామాల నుంచి ఇసుక తరలించుకపోవడానికి అనుమతుల పేరిట శుక్రవారం మైనింగ్ అధికారులు బిక్కేరువాగును పరిశీలించడానికి వస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత సాగు నీటి వనరులు దెబ్బతినకుండా పరిరక్షణ కోసం రైతులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు అడ్డుకుని ఈ ప్రాంతాన్ని కాపాడుకోవాలని కోరారు.సాగు, తాగునీటి వనరులు దెబ్బతినకుండా బిక్కేరు వాగును పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత రైతులు, ప్రజలపై ఉందన్నారు. బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలింపుకు అనుమతి ఇవ్వకుండా శుక్రవారం మైనింగ్ అధికారుల పర్యటనను రైతులు అడ్డుకోవాలని కోరారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నది ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

కంటూ చూపు సమస్యతో బాధపడుతున్న ప్రజల


మునుగోడు

అందువత్సాన్ని తరిమికొట్టి వారి జీవితంలో కొత్త వెలుగులు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ కంటివెలుగు స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, తహసిల్దార్ కంచర్ల కృష్ణరెడ్డి, ఎంపిడిఓ చెన్నయ్య , ఎంపీఓ సుమలత, మునుగోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎం.డి రఫిక్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు ,


కొండమల్లేపల్లి

బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**కొండమల్లేపల్లి :** గ్రామాలలో ప్రతి ఒక్కరు కూడా కంటి పరీక్షలు చేయించుకుని ప్రభుత్వ అందజేసే కళ్ళజోడు పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే కుమార్ నాయక్ అన్నారు. గురువారం కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య సబ్ వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కే. లింగారెడ్డి , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ .దసురు నాయక్, జడ్పిటిసి సలహాదారుడు పి .యుగంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి, డాక్టర్ ఉషారాణి, ఆర్డీవో గోపిరామ్, తాసిల్దార్ మహేందర్‌రెడ్డి, కొండమల్లేపల్లి వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవూర :** మానవ శరీరంలో అన్ని అవయవాలకంటే కన్ను చాలా సున్నితమైనదని, కంటిచూపు లేకపోతే జీవితమంతా అంధకారంగా ఉంటుందని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలం లోని బట్టుగూడెం, సిరసన గండ్ల గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సైదులు, ఎంపీడీఓ విజయ కుమారి, పి ఏ వి ఎస్ ఛైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కరనే బ్రహ్మానందరెడ్డి, గజ్జల లింగారెడ్డి మునిరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి మండల నాయకులు మెండే సైదులు, వెంకట్ రెడ్డి, ఎస్సై పరమేష్, సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పవన్ తదితరులున్నారు.

**మాడుగులపల్లి :** మండలంలోని పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్ ఆలీ, ఎంపీటీసీ కళింగరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, సర్పంచులు ఇంద్రారెడ్డి, కోటిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సంజయ్ కుమార్, వైద్య సిబ్బంది, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంపీఓ రవికుమార్, ఆర్ఐ అక్తర్ అలీ, ఐకేపీ ఏపీయం తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని నాంపల్లి మండలంలో నాంపల్లి, ముష్టిపల్లి గ్రామాలలో గురువారం ప్రారంభించారు. మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసిల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నాంపల్లి ఉపసర్పంచ్ ఎస్.కె. అస్రాభి చాంద్ పాషా, ఏపీఎం ఊరిపక్క యాదయ్య, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వివోఏలు, ప్రజలు పాల్గొన్నారు.

**చండూర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంతో అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న అంధత్వం దూరం కావాలని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్‌లు అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం, తిమ్మారెడ్డి గూడెం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బరిగెల యాదమ్మ మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీడీవో యాకుబ్


పెద్దవూర

నాయక్, ఎం పీవో స్వరూప రాణి, డిప్యూటీ ఎమ్మార్వో వరప్రసాద్, మండల వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దామరచర్ల :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమము దామరచర్ల మండలం పరిధిలోని బాలాజీనగర్ తండ, బొట్లె తండలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీ.నందిని రవితేజ, జెడ్పిటిసి లలిత హాతిరం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కె. వీరకోటి కోటి రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సర్పంచు రవీందర్ నాయక్, ప్రత్యేక అధికారి కే నాగమణి, ఎంపిడిఒ మూర్తి, తహశీల్దార్ ఖాదర్, డాక్టర్ శ్రీనాథ్ డాక్టర్, నాగేశ్వరరావు, డాక్టర్ కార్తిక్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, అంగన్ వాడి టీచర్స్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వేములపల్లి :** పేద ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, ఎమ్మెల్యే భాస్కరరావు, జేసీ


కేతపల్లి

ఖుష్బు గుప్త, ఆర్డీఓ చెన్నయ్య, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, ఎంపీపీ పుట్టల సునీత కురువయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్దన శశిధర్‌రెడ్డి, ఎండిఓ దేవిక, ఎమ్మార్వో వెంకటేశం ,డాక్టర్ సుచరిత, ఎస్సై శ్రీను, సర్పంచులు ఎంపీటీసీలు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మర్రిగూడ మండలం వట్టిపల్లి, మర్రిగూడ గ్రామాలలో గురువారం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, ఎమ్మార్వో


చింతపల్లి

శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం సంకు హరి, ఎంపీ ఓ ఝాన్సీ, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

**కేతపల్లి :** కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం కేతేపల్లిమండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఈ శిబిరంలో స్వయంగా ఎం.పి. బడుగుల కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఆర్డీఓ, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, ఎం పిపీ పెరుమాళ్ళ శేఖర్, జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, వైస్ ఎంపీపీ పెద్ద బాస్కో మాధవి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల ప్రత్యేక అధికారి రంజిత్, మండల అధికారి రమేష్ దీన్ దయాల్, మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వైద్యాధికారులు, మండల పంచాయతీ అధికారి భాగ్యవతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి , ఎస్సై ఎం అనిల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగును కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం మదనపురం, చింతపల్లి కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక సర్పంచ్లు ఉడుత అఖిల యాదవ్,ముచ్చర్ల యాదగిరి,ఎంపీటీసీలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్, నల్లవెల్లి సదానందం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,పి.ఏ.సి.యస్ చైర్మన్ వెంకటయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,మండల పార్టీ ప్రచార కార్యదర్శి విజమూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్ :** ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అడ్లూరు, పట్టణ పరిధిలోని కొమరబండ, లక్ష్మీపురం కాలనీ, 19 వ వార్డు కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధరెడ్డి, ఆర్డీవో కిషోర్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు మామిడి పద్మావతి, కల్లూరి పద్మజ, రవికుమార్, లచ్చిరెడ్డి,డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని నాలుగవ వార్డ్‌లోని పద్మశాలి భవన్లో హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, ఆర్డీఓ వెంకరెడ్డి, తాసిల్దార్ దావోదర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, దొంగారి మంగమ్మ వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**చిలుకూరు :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల ఎంపీడీవో ఈదయ్య అన్నారు. గురువారం మండలంలోని చిలుకూరు బేతవోలు గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కోడారు వెంకటేశ్వర్లు, వట్టికూటి చంద్రకళ, కంటి వెలుగు, ప్రాథమిక ఆరోగ్య వైద్యులు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**పెన్ పహాడ్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, కంటి వెలుగు ప్రత్యేక అధికారి శిరీష, ఇంఛార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ నరేష్, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ గద్దల నాగరాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, గ్రామ అధ్యక్షుడు లక్కపాక నరసయ్యడాక్టర్ స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్‌రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు ఏడు మార్కులు కలిపి న్యాయం చేయాలని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌరీ రాజ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించారు. కలెక్టరేట్ ముట్టడి చేసిన కాంగ్రెస్ యువజన నాయకులను పోలీసుల అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులకు న్యాయం చేయాలని, కోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు కొర్ర రాంసింగ్ నాయక్, లక్ష్మీ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీధర్ నాయక్, నల్లగొండ టౌన్ అధ్యక్షులు గాలి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేర్ కాశిం, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, మిర్యాలగూడ అధ్యక్షుడు ఆజాద్, అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, ముని నాయక్, జగదీష్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, అజ్జు, దిలీప్‌రెడ్డి, బొంగరాలు ఏసు, రాజు, మధు గౌడ్, సందీప్ రెడ్డి, జిల్లాలోని వివిధ నియోజకవర్గ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగుల సంఘం నియోజక వర్గ అధ్యక్షుడిగా మండలి రవికుమార్

నవతెలంగాణ - నిడమనూరు



బీసీ ఉద్యోగుల సంఘం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మండలి రవికుమార్, మొక్క పరశురామ్‌గౌడ్లను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య వారికి నియామక పత్రాలు అందజేశారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. బీసీ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తూ న్యాయమైన హక్కులను సాధించుకుంటామని తెలిపారు. బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు. నా పై నమ్మకం ఉంచి బాధ్యతను ఇచ్చిన కృష్ణయ్యకు తమ నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-డిండి



డిండి పట్టణంలోని 10, 13వ వార్డ్ లలో 15 లక్షలతో ఎస్‌డీఎఫ్, ఎమ్మెల్యే నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను డిండి గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న ప్రారంభించారు. డిండి పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆమె తెలిపారు. డిండి గ్రామ పంచాయతీ ని ఆదర్శ గ్రామ పంచాయతీగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిండి మత్స్యశాఖ చైర్మెన్ మేకల కాశన్న, డిండి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్, బీఆర్ఎస్ డిండి మండల ఉపాధ్యక్షులు బాధమోని శ్రీనివాస్‌గౌడ్, మండల సహాయ కార్యదర్శి బలముల తిరుపతయ్య, డిండి మండల మైనారిటీ అధ్యక్షులు ఎం.ఏ. కలీం, బిఆర్ఎస్‌వి డిండి మండల అధ్యక్షులు గుర్రం సురేష్, వార్డ్ మెంబర్లు యండి. నిరంజన్, గడ్డమీది సాయి, భూషిపాక బాలయ్య నాయకులు పొలం ఈశ్వర్, వంగాల శేఖర్ రెడ్డి, నూకం సాయి, చింతపల్లి నరేష్, కటికర్ల కరుణాకర్,మేకల శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తిరిగి పట్టాలి ఇవ్వాలి

నవతెలంగాణ-డిండి

డిండి గ్రామ శివారులో గల నీటి పారుదల శాఖ భూములు రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని బిజెపి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ మాట్లాడారు. జాతీయ బీసీ కమిషన్‌కు సుమారు 50 సర్వే నంబర్లు రైతుల పట్టా భూములుగా రెవెన్యూ అధికారులు ధృవీకరించి, పట్టాలు ఇవ్వమంటే రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని అధికారులు ద్వంద వైఖరి అవలంబిస్తున్నరని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ 2 ఏటి రాధిక కృష్ణ, శ్రీరామదాసు శ్రీనివాస్ చారి, ఎలకుర్తి జైపాల్, పులిజాల రమేష్, పురుషోత్తం, గాయాల రాఘవేందర్, వావిళ్ళ అంజియాదవ్, దండేటికార్ శ్రీనివాస్, సాయిగౌడ్, అమృత్, నోముల సాయి, సందీప్, అంజి, రాకేష్ గౌడ్, అర్జున్, సురేష్, కార్తీక్, అజయ్, ప్రవీణ్, చెందు, రైతులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సన్నాయిల మీనయ్య ప్రమాదంలో గాయపడి ఎడమ చేతి బొటనవేలు తీసివేయడం జరిగింది. నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం మీనయ్య నివాసానికి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నెపాక కిరణ్, తూళ్ళ వెంకటయ్య పొనుగోటి గోపాల్ రావ్, రేవల్లి శివ, ఏటెల్లి శంకర్, కుంభం గణేష్, బైకాని వెంకటయ్య కొమురయ్య, దాసు, యాదయ్య, వెంకటయ్య, చిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలను పరిశీలించిన ఏడీఏ

నవ తెలంగాణ-నాంపల్లి



యాసంగిలో నమోదు చేసిన పంటల పరిశీలనలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో గురువారం మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డీ.ఎల్లయ్య పంటలను పరిశీలించారు. ఇందులో భాగంగా వరి, ఇతర పంటలను సర్వే నంబరుల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా యాసంగిలో వివిధ రకాల పంటలను సాగు చేసే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేసి పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కుమార్, రైతులు వెంకటయ్య, జంగయ్య పాల్గొన్నారు.




## శేఖర్ పోరాట స్ఫూర్తితో కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ-దేవరకొండ

అమరుడు బొడ్డుపల్లి శేఖర్ పోరాట స్ఫూర్తితో కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బొడ్డుపల్లి శేఖర్ 21వ వర్ధంతి సందర్భంగా స్థానిక స్మారక స్థూపం వద్ద ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శేఖర్ స్మారక స్థూపానికి, చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకొండ మండలం బొడ్డుపల్లి గ్రామంలో శేఖర్ నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలకు ఆకర్షితులై సంఘంలో చేరి ఒక వైపు చదువుతూ మరోవైపు పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్ల ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శులు సురిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, శంషొద్దీన్, శివకుమార్ శ్రీకాంత్, జూలూరు వెంకట్రాముడు, నూనె హైమావతి, పావని, జ్యోతి, మల్లేష్, మైనుద్దీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి




ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశానికి రాని అధికారుల, ప్రజా ప్రతినిధులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండ వ్యవసాయ బావులకు అమర్చే ట్రాన్ఫార్మర్లకు ఎబి స్విచ్‌లను అమర్చాలని సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు మునగాల అంజిరెడ్డి సభ దృష్టికి తీసుకురగా ఆమోదం తెలిపి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు గత సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకు వచ్చిన పనులను నేటికీ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అజ్మా పురం, అక్కంపల్లి, గుడిపల్లి, పోల్కంపల్లి,ఘని పల్లి,పెద్ద గట్టు,మేడారం,మల్లా పురం గ్రామాల సర్పంచులు తమ గ్రామాల లోని విద్యుత్, మిషన్ భగీరథ, ఐ కే పీ,ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారుల పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సభ దృష్టికి తీసుకురాగా దీనిపై ఎంపీపీ స్పందిస్తూ అధికారులు ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీ. మోహన్‌రెడ్డి, తహసీల్దార్ ఎ.అంజనేయులు, పీఏసీఎస్ చైర్మెన్ ఏలూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితా నరసింహ, సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి, గోర్ల సైదమ్మ, కే.అరుణ, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, ఆదిరాల నగేష్, కడారి శ్రీనివాస్ యాదవ్, కే.విజయ లక్ష్మి, ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు ఎం. బస్విలాల్, నక్క రాములు ఆర్.నారాయణ, పి.సత్యశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తాను కలిసిన గోపాలమిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టర్



తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్రుల సంఘం అధ్యక్షుడు చెరకు శ్రీను గురువారం శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుత్తాను కలిసిన వారిలో టీజీవో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్ రెడ్డి ఉన్నారు.

## ఉప్పుల కాంతారెడ్డి మృతి బాధకరం

● మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు, మునగాల గ్రామ సర్పంచ్ ఉప్పుల కాంతారెడ్డి మృతి బాధకరమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం కాంతారెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భార్య సక్కుబాయమ్మను ఓదార్చారు. తదనంతరం దేవరం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, రాజ్య సభ సభ్య లు బడుగుల లింగయ్య యాదవ్, మా జీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు, ఎకనామిక్స్ రీడర్ అందె సత్యం, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగా రావు, విద్యా సంస్థల అధినేత పందిరి నాగిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గన్నా చంద్ర శేఖర్, గౌరి శంకర్, బంగారు, మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్య నారాయణ,వివిధ పార్టీల నాయకులు పాల్గొని కాంతారెడ్డి చిత్ర పటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించి ఆయ న సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.




## అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

● జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దని జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో వెలిసిన వెంచర్లను, ప్రభుత్వ భూమి కబ్జాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి ప్లాట్లుగా మార్చేటప్పుడు ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాలని సూచించారు ముందుగా తాత్కాలిక అనుమతులు పొంది 10శాతం భూమిని గ్రామపంచాయితీకి రిజిస్ట్రేషన్ చేయాలని మరో 15శాతం ప్లాట్ లను మార్ట్ గేజ్ చేయాలని తెలిపారు డిటిసిపి అనుమతులు వచ్చాక ప్లాట్లుగా విక్రయించాలని తెలిపారు. అలాకాకుండా అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కాగితాలపై మ్యాపులు వేసి ప్లాట్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు అలాంటి ప్లాట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాంటి ప్లాటు కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కబ్జా విషయంపై విచారణ జరిపి ప్రభుత్వ భూమికి ఫినిషింగ్ ఏర్పాటు చేసి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వారి వెంట ఎంపీ ఓ వీరారెడ్డి ఆర్ఐ శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు



## ఎకరానికి 30 క్వింటాల మిర్చి దిగుబడి తీసిన ఎల్లాపురం తండా రైతు

నవతెలంగాణ-సాగర్ తిరుమలగిరి

తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎల్లాపురం తండాకు చెందిన రమావత్ మత్రు నాయక్ అనే రైతు ఇండస్ సీడ్స్ వారి దేవాతేజ సీడ్స్ మిర్చి విత్తనాలు సాగు చేశాడు. ఎప్పుడు లేనివిధంగా ఎకరానికి 30 కింటాల దిగుబడి రావడం తో ఆ రైతు సంతోశం వ్యక్తం చేస్తున్నారు. గురువారం రైతు మాత్రు నాయక్ మిర్చి పంట పొలాను ఇండస్ కంపెనీ సంబంధించిన సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఆంజనేయ నర్సరీ పెద్దవూర నుంచి ఇండస్ సీడ్ వారి దేవా తేజ మొక్కలు వేసుకోవడం వలన మిరప సాగులో చీడపీడలను సమర్థవంతంగా అధిగమించడంతోపాటు అధిక దిగుబడి వచ్చిందని అని తెలిపారు. మిర్చి పంటను రెండు ఎకరాలలో సాగు చేస్తున్నానని ఎకరానికి 30 కింటాలు చొప్పున 60 క్వింటాళ్ళ మిర్చి దిగుబడి వచ్చిందని ధీమా వ్యక్తం చేశారు. ఆ కంపని సిబ్బందికి రైతు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండస్ సీడ్ వారి దేవా తేజ సిబ్బంది, ఆంజనేయ నర్సరీ ప్రొపెటర్ శివ, ఎల్లాపురం తండ గ్రామ సర్పంచ్ కొర్ర బిచ్చా నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రైతులు కుర్ర రాజు, న రమేష్ నాయక్ దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అనాథ పిల్లలకు విరాళం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీగార్డెన్స్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనాథ పిల్లల సంరక్షణ ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ మంద కృష్ణ మాదిగకు ఎక్స్ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ పదివేల నూటపదహార్లు విరాళం అందించారు.